


నాకు ప్రమోషనంటూ రాకపోతే జీవితంలో ఢిల్లీ మొహం ఎలా వుంటుందో తెలిసుండేది కాదు. ఢిల్లీ వెళ్ళకపోతే కృష్ణమూర్తి ఆ వూళ్ళో వున్నట్టే తెలిసేదికాదు.

కృష్ణమూర్తి చరిత్ర పుటల్లో, గోడపటాల్లో నిలిచిపోయే మహామనీషేం కాదు. మహానుభావుడంతకంటే కాదు. బంతి లాంటివాడు. మామూలు బంతికీ వాడికీ ఓ తేడా వుంది. మామూలు పిల్లలాడుకునే బంతిని పదే పదే పైకి తంతుండాలి. వీడితో ఆ బాధలేదు. ఒక్క వూపుకే పైకిలేస్తాడు. ఆ తరువాత చచ్చినా కిందపడడు.

నన్ను ఢిల్లీ విసిరిపారేసినప్పుడు, నా చిరకాల మిత్రుడు కృష్ణమూర్తి దర్శనమిస్తాడనుకోలేదు.

ఉత్తరభారతం చూడ్డం ఇదే మొదలు. కాని ఆ ఆనందమేమీలేదు. రైలు వెళ్ళున్నంతసేపూ దిగులు దిగులుగా ఏడ్చాను. అక్కడకు వెళ్ళిన తరువాత ఆ ఏడుపు మరీ ఎక్కువైంది. అక్కడి తిండి సరకులు కొయ్యముక్కల్లాగా గొంతుకు అడ్డుపడుతూ నూనె లేని పుల్కాలు—భయమేసింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. రెండు రోజులకోసారి భోజనం. ఎవరో చెప్పాగా, 'శ్రమ శక్తి భవన్' క్యాంటీన్‌లో ''సౌత్ ఇండియన్ ఫుడ్'' దొరుకుతుందని వెళ్ళాను. అనుకున్నంత అధ్వాన్నంగా లేదు. కాస్త నయమే. భోజనం కానిచ్చి బయటికొచ్చి చూస్తే ఎదురుగా పెద్ద తిరణాల. సలువు జెండాల విహారం. పెద్దగా అరుపులు.

''...సో, సోదర సోదరీమణులారా! మరచిపోకండి. వీరనారి ఝాన్సీ, రుద్రమలు పుట్టిన దేశమిది. కస్తూర్బాగాంధీ, కనపర్తి వరలక్ష్మమ్మలు గురించి వేరే చెప్పనక్కరలేదు మీకు. సీతా మహాసాధ్వి పుట్టిన పుణ్యభూమి మనది. మనకు తొలి గురువు తల్లే కదా! తల్లిని మించిన దైవం వేరే లేదుకదా! కార్యేషు దాసి, కరణేషు మంత్రి, శయనేషు రంభ అని ప్రాచీన కావ్యాలు ఘోషిస్తున్నాయి. స్త్రీశక్తి మహాశక్తి. స్త్రీ ఆదిశక్తి. ఆడది ఏ ఇంట కన్నీరుపెడితే ఆ ఇంటికే కీడు. ఆ ఇంట అశుభం. ఆ దేశంలో అరాచకం. అందుకే ఆడవాళ్ళను గౌరవించాలి. వాళ్ళమీద అఘాయిత్యాలు జరగకుండా చూడాలి. కాని జరుగుతున్నదేమిటి? ఓ ఆడమనిషి ప్రధానమంత్రిగా వున్న దేశంలోనే ఆడవాళ్ళమీద అఘాయిత్యాలు, అన్యాయాలు, మానభంగాలు ... సిగ్గు ... సిగ్గు ...

పూర్తిగా రక్షణలేకుండా పోయింది.

కాబట్టే మహాజనులారా! స్త్రీ శక్తి సమీకరించండి. మహా ఉద్యమం నడపండి 'ఎట్రాసిటీస్ ఎగెనెస్ట్ విమెన్'కు నిరసనగా జరిగే కార్యక్రమాలలో మీరూ భాగస్వాములు కండి ...''

నిలబడి వింటున్నాను.

ఒక్కసారిగా కంకర లారీ దొర్లించినట్టు కరతాళ ధ్వనులు. చాలామంది వున్నారక్కడ ఎవర్నో అడిగితే చెప్పారు — ప్రతిపక్ష పార్టీలన్నీ సంయుక్తంగా అధికార పార్టీకి వ్యతిరేకంగ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయిట.

తలెత్తి చూశాను.

మొహంమీదుగా తెల్ల బ్యానరొకటి వేలాడుతోంది. దానిమీద చాలా పార్టీలున్నాయి. పేర్ల కెదురుగా వాటి గుర్తులున్నాయి. గుర్తులున్నాయి కాబట్టే బతికిపోయాం. ఏ గుర్తు ఏ పార్టీదో కనుక్కోగలుగుతున్నాం. మనుషుల్ని బట్టయితే చచ్చేటంత పనయ్యుండేది.

ఆసక్తిగా వుంది.

అక్కడే నిలబడిపోయాను కాసేపు. ప్రతికూలం వాళ్ళందరూ కావు కావు మంటున్నారు. వేదికమీద ముప్ఫయ్యేళ్ళ ఓ అంగనామణి కూడా వుంది. సన్నగా రివటలా వుంది. జుత్తంతా చిందరవందరగా వుంది. సుతారంగా అప్పుడప్పుడు వాటిని మునివేళ్ళతో వెనక్కి తోసుకుంటోంది. సుస్మితో, సుషమో, బిజిలీయో, లిల్లీయో—అలాంటి పేరే అయ్యుండాలి.

ఆవిడ కూడా మాట్లాడిన తరువాత సభ అయిపోయింది. జనం అంతా అరుచుకుంటూ లేచారు. ఊరు తెలీదు, భాష తెలీదు, ఎవరెవరో తెలీదు. ఇలా అయోమయంగా వూరంతా ఏ పదింటి వరకో తిరిగి రూమ్‌కు చేరటం అలవాటు. ఆటో కోసం వెతుకుతుంటే ఇందాక వేదికమీద 'ఆడవాళ్ళంతా మన ఆడబడుచులే' అని వుపన్యాసం చెప్పిన పెద్దమనిషి, ఆయన పక్కనే కూర్చున్న లోనెక్ ఆడపిల్లా భుజం భుజం రాచుకుంటూ రావటం కనిపించింది. క్షణం ఆగాను. వాళ్ళిద్దరూ తెలుగులో మాట్లాడుకుంటున్నారు. అన్నాళ్ళకి అక్కడ తెలుగు మాట్లాడే మనుషులు కనిపించినందుకు మనస్సు నిజంగా ఆనందపడింది. వాళ్ళ వెనకాలే నేనూ నడిచాను.

'ఇతగాడు కృష్ణమూర్తి కాదు కదా' - అనుమానం వేధిస్తోంది.

లావుగా తెల్లగావున్నాడు. లక్నో లాల్చీవేశాడు. తలలో చాలా భాగం బట్టతల. పెదాల మధ్య సిగరెట్ కాలుతోంది. నోట్లో జరదా నానుతోంది.

'ఈ మనిషెవరబ్బా' అనుకుంటుండగా గచ్చకాయ రంగు కారొకటి వచ్చి ఆగింది. డ్రైవరొచ్చి తలుపు తెరిచి పట్టుకున్నప్పుడు లోపలికి ఎక్కుతూ, ఎక్కుతూ వెనక్కి చూసి ఆగిపోయాడు. దగ్గరకొచ్చి భుజంమీద చెయ్యి వేసి పలకరించాడు. గొప్ప సర్ప్రయిజ్! నేననుకున్నట్టే అయింది. కృష్ణమూర్తే ఇతను. చిన్నప్పుడు అతుదోట నిచ్చెనలా వుండేవాడు

# రోదసిలో 75 రోజులపాటు పరిశోధనలు

సోవియట్ వ్యోమగాములు వ్లాదిమిర్ కొవల్యనోక్, విక్టర్ సావినిఖ్‌లు మే 26 సాయంత్రం గం. 4.39ని. (మాస్కో కాలమానం)లకు 'సల్యూత్-6', 'సయూజ్' వ్యోమ పరిశోధక కేంద్రాల పై తమ కార్యక్రమాలను విజయవంతంగా పరిపూర్తిగావించుకుని భువికి దిగి వచ్చారు.

ముందు నిర్ణయించుకున్న ప్రకారం జజ్కాజ్‌గాన్ నగరానికి తూర్పుగా 125 కిలోమీటర్ల దూరంలో 'సయూజ్-టి-4' వ్యోమనౌక లాండింగ్ మాడ్యూల్ దిగింది.

అక్కడికక్కడ జరిగిన వైద్య పరీక్షలో వ్యోమగాములు వ్యోమ సంభ్రమణ, భూగమన వత్తిళ్లను బాగా తట్టుకోగలిగారని వెల్లడయింది.

కొవల్యనోక్, సావినిఖ్‌లు 1981 మార్చి 12న 'సయూజ్ టి-4' వ్యోమనౌకలో తమ అంతరిక్ష యాత్రను ప్రారంభించారు. మార్చి 13న 'సాల్యుత్-6', 'ప్రోగ్రెస్-12' అంతరిక్ష పరిశోధన సముదాయంతో సంధానం జరిగాక దానిపై తమ పరిశోధనలు సాగించారు.

తమ 75 రోజుల వ్యోమ యాత్రలో 'ప్రోగ్రెస్-12' వ్యోమ సామగ్రి నౌకలోని పరికరాలను దించారు. అవసరమైన వివిధ నిరోధకచర్యలను నిర్వర్తించి, మరింత ఎక్కువ కాలంపాటు ఆ వ్యోమ కేంద్రం పనిచేయడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. అలాగే తమకప్పగించబడిన పరిశోధనలు, ప్రయోగాలు నిర్వహించారు.

వివిధ విజ్ఞానశాస్త్ర శాఖలు, జాతీయార్థిక వ్యవస్థ ప్రయోజనాల దృష్ట్యా భూ భౌతిక పరిశోధనలకు వీరు అధికతర ప్రాధాన్యతనిచ్చారు. ఈ లక్ష్యాన్ని దృష్టియందుంచుకొని వ్యోమగాములు తమ పరిశోధనలు క్రమబద్ధంగా సాగించారు. భూ ఉపరితలాన్ని, మహాసముద్రాలను ఫోటోలు తీశారు.

మంగోలియా, రుమేనియాలకు చెందిన వ్యోమగాములు వ్లాదిమిర్ కొవల్యనోక్, విక్టర్ సావినిఖ్‌లతో కలసి 'సల్యూత్-6', 'సయూజ్' లపై 'ఇంటర్ కాస్మాస్' సహకార కార్యక్రమం కింద పనిచేశారు.

'సాల్యూత్-6'పై ఐదు ప్రధాన పరిశోధక కార్యక్రమాలు, 11 ఉప పరిశోధక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. 'సాల్యూత్-6' 1977 సెప్టెంబరు 29న అంతరిక్షంలోకి పంపబడింది. ఇప్పటివరకు 676 రోజులపాటు వ్యోమగాములు ఆ నౌకలో పనిచేశారు. ఆధునికీకృత 'సయూజ్-టి' రవాణానౌకను 'సాల్యూత్-6'తో జరిపిన సంయుక్త వ్యోమయానం సందర్భంగా పరిశోధించడం జరిగింది. మానవ సహిత వ్యోమ కేంద్రాలకు సామగ్రి సరఫరాకై 'ప్రోగ్రెస్' రవాణా నౌకల ప్రయోగం సమర్థవంతమైన సాధనంగా ఉపయోగపడగలదని రుజువయింది. ఈ వ్యోమ కేంద్రంలోని అనేక సంక్లిష్ట వ్యవస్థల రిపేరు ద్వారా అవి పనిచేయగల కాలాన్ని బాగా పెంచడం జరిగింది. తద్వారా 'సాల్యూత్-6' క్రియాశీలంగా పనిచేయగల కాలాన్ని గణనీయంగా పెంపొందించడం జరిగింది.

ఈ కార్యక్రమం సందర్భంగా 34మానవ సహిత , స్వయం చలిత వ్యోమ నౌకలతో అనుసంధానం, మూడుసార్లు బాహ్య అంతరిక్షంలో తిరుగాడడం జరిగింది.

---

విడియుపడేవాడు, ఎవరితోనూ మాట్లాడేవాడు కాదు. అలాంటిదిప్పుడు బాగా ఒళ్ళు చేశాడు. మార్వాడీ సేట్‌లా వున్నాడు. రాజకీయాల్లో తిరుగుతున్నాడు. ఉపన్యాసాలు దంచుతున్నాడు.

నోట మాట రావటంలేదు నాకు. లాక్కుపోయి కారులో కూర్చోబెట్టాడు. 'మొదట మా ఆదిశక్తి పరిచయం — పేరు క్రిస్టియానా — ఊరు వినమలకుదురు. కరోల్‌బాగ్‌లో కాపురం. నేనిక్కడ మద్రాస్ బాబు కింద లెక్క. నేనేమిటి — నువ్విక్కడ నాలుగు రోజులుంటే నువ్వూ అంతే...'

క్రిస్టియాన ఎరుపు రంగు పెద్దాల్ని కర్చీఫ్‌తో అద్దుకుంది. తరువాత కారు కదిలింది.

కృష్ణమూర్తి రూపురేఖలే మారిపోయాయి. మాటలు నేర్చాడు. డబ్బుకూడా నిలవేసినట్టున్నాడు. దండుకుండలా వున్నాడు.

'ఇక్కడ ఎన్ని రోజులుండబోతున్నావ్.'

'మళ్ళీ సర్కారు వారికి దయ కలిగేటంత వరకూ.'

'అదేమిటి? ప్రస్తుతం కొలువు ఈ వూళ్ళోనా' ఆశ్చర్యంగా అడిగాడు.

అవునన్నాను. తరువాత ఎక్కడ ఉద్యోగం చేస్తోందీ, ఎంతిస్తోందీ అన్నీ చెప్పాను.

చిన్న జర్క్‌తో కారు ఆగింది.

ముందు క్రిస్టియానా దిగింది. దిగుతూనే నన్ను లోపలికి ఆహ్వానించింది. ముఖమంతా నవ్వు పులుముకుని 'రావోయ్' అన్నాడు కృష్ణమూర్తి.

ఇల్లు కాదది.

మహారాజ ప్రాసాదం.

రెడ్ కార్పెట్లు పరిచున్నాయి గదులనిండా.

## కనకమహాలక్ష్మి

ఎరుపు, తెలుపు ఫోన్లూ, ఇంటర్‌కమ్ కనెక్షన్లూ ఎక్కడబడితే అక్కడ.

తేరుకోలేదు నేను.

'ఢిల్లీ రావటం ఇదే మొదటిసారా.'

అవునన్నాను.

తరువాత పది నిముషాలకి భోజనాలు సిద్ధమయ్యాయి. భోజనాల తరువాత ఇద్దరం గతం పేర్చిన నీటి అద్దంలో... మా వూరి జిల్లా పరిషత్ హైస్కూలూ, కొమ్మమూరు లాకుల్లో బల్లకట్టూ, పసుపుకొట్లకు అవతల రైలు పట్టాలూ, కృష్ణుడి చేపల వేట - ఈతలో నా పరాజయం — మనసకబారిన ప్రతిబింబాలు ఎన్నెన్నో చూసుకుంటూ రాత్రి ఒంటిగంట వరకూ గడిపాం.

ఆ తరువాత చాలాసార్లు కలిసాం. క్రమంగా ఢిల్లీ జీవితంమీద అసహ్యమూ, భయమూ తగ్గి అనుబంధం పెరిగింది నాకు. ఒక శనివారం ఆగ్రా వెళ్ళాం. మాతోపాటు క్రిస్టియానా కూడా వచ్చింది

తాజ్‌మహల్ వెన్నెల్లో చాలా ఫోటోలు దిగాం వాళ్ళిద్దరికీ సెపరేట్‌గా కలర్ ఫోటోలు తీశాను నేను. మరో ఆదివారం చండీఘడ్ వెళ్ళాం. ఢిల్లీలో సరేసరి. కుతుబ్‌మినార్, జంతర్ మంతర్, టలక్ టోరా గార్డెన్స్, బుద్ధ జయంతి పార్క్, నాయర్ మైస్, పార్లమెంట్ హౌవుస్, తాజ్ మేరియా, అశోకా — అన్నీ కలిసే గిరగిర తిరిగేశాం.

మహా ఆనందంగా వుంది. ఆ ఆనందం తట్టుకోలేక అన్నాను — 'మొత్తానికి గొప్ప వాడివయ్యావురా కృష్ణమూర్తి' అని.

నవ్వాడు.

నవ్వి — 'గొప్పకాదు, నీ మొహం కాదు తెగింపు. దట్సాల్' అన్నాడు.

అర్థం కాలేదు.

'తెగింపేమిటి ?'

'అవున్రా ... కష్టపడితే వచ్చేదేముంది కబుర్లు చెప్పాలికానీ ! ఎవర్నయినా, ఎలాంటి పరిస్థితినైనా డబ్బుగా మార్చుకోగల రాజకీయ పాఠాలు నేర్చుకోవాలి అంతేగానీ ఈ ఎమ్మేల, ఎం.కాం.లు ఎందుకు ? అసలీ బోడి వుద్యోగాలు ఎవరికి కావాలి ? ...'


నిశ్శబ్దంగా వింటున్నాను నేను.

'— చదువుకుంటే పైకొచ్చి నువ్వే నాలుగు రాళ్ళు సంపాదించుకుని సుఖపడతావ్ అని చిన్నప్పుడు అమ్మ సూక్తులు చెప్పింది. అదంతా పచ్చి అబద్ధం. ఒట్టి ట్రాష్. చదువుకి, పైకి రావటానికి సంబంధం లేదసలు. బీ.కాం. ప్యాసైన తరువాత నాలుగేళ్ళు గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నాను. ఎక్కడా ఉద్యోగం రాలేదు. ఎవరూ ఆశ్రయమివ్వలేదు. పిల్చి కనీసం నీ కష్టమేమిటని అడగలేదు ఎవరూ. కాని ఇప్పుడు చూడు ...'

చిన్నగా నవ్వి, ఆ నవ్వును మీసాల మధ్యనే వుంచేసుకున్నాడు కృష్ణమూర్తి.

'— మనది నెంబర్ వన్ డెమోక్రసీ. అంటే సంపూర్ణ, ప్రజాస్వామ్య, సామ్యవాద గణతంత్ర రాజ్యం. మనదేశంలో ఎంచక్కా ప్రజలే ప్రభువులు. నిజానికి పాపం వారు ప్రభువులు కాదు ప్రజా సేవకులు. అలాగే వారి సేవల్ని అందిపుచ్చుకోటానికీ, అడపా దడపా సమీక్షించటానికీ, రభసలూ, రాద్ధాంతాలూ చేయటానికీ మరి కొంతమంది

# నాటికీ నేటికీ మార్పులేని నౌపడా-గుణుపూర్ రైలు మార్గం



దాదాపు 80 సంవత్సరాల క్రితం అప్పటి ఈస్టిండియా కంపెనీ వారి సహకారంతో పర్లాకిమిడి మాజీ సంస్థానాధీశుడు స్వంతంగా నిర్మించిన రైలు మార్గం నౌపడా–గుణుపూర్ లైను.

పట్టాల మధ్య ముప్పాతిక మీటరు వెడల్పు, పట్టా పై భాగం 1¾ అంగుళాల మందం కల ఈ న్యారో గేజ్ రైలు మార్గం పొడవు 50 మైళ్లు. ప్రారంభంలో నౌపడా నుంచి పర్లాకిమిడి వరకూ వేసి తరువాత గుణుపూర్ దాకా పొడిగించారు. ఆ రోజుల్లో ఈ రైలు యింజను కర్ర బొగ్గుతో నడిచేది. నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో ఈ రైలు మార్గాన్ని సుమారు 60 సం.ల క్రితమే అప్పటి బెంగాల్ నాగపూర్ రైల్వేకి అప్పగించారు. దరిమిలా రైల్వే అథారిటీ క్రిందకి వచ్చింది.

## 80 ఏళ్లనాటి ఇంజన్ !

ఇప్పుడు ఈ మార్గంలో గూడ్సు, పాసింజరు, మెయిల్ సర్వీసులు నడుస్తున్నాయి. తూర్పు కనుమలగుండా, ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాలలోని అడవుల్లోనుంచి, మిట్టపల్లాలతో కూడిన పర్రభూములగుండా సుమారు 6 గంటల ప్రయాణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. మొట్టమొదట తయారుచేసిన రైలింజను ఈనాటికీ పని చేస్తూనే ఉంది.

పది రైల్వే స్టేషన్‌లు, నాలుగు లెవెల్ క్రాసింగులు గల ఈ మార్గంలో 120 మంది గాంగ్ కూలీలు పని చేస్తున్నారు. మూడు స్టేషన్‌లలో స్టేషన్ మాస్టర్లున్నారు. మిగతా వాటిని సిగ్నలర్లే నిర్వహిస్తున్నారు. ముగ్గురు సూపర్వయిజర్లు ఈ రైలు మార్గాన్ని పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం రెండు రైళ్ళు మాత్రమే నడుస్తున్నాయి.

వర్షం వచ్చినప్పుడు యింజను తేలిపోకుండా రైలు మార్గంపై యిసుక పోస్తుంటారు.

## వర్షానికి ఆగిపోయిన రైలింజన్

## ఆదివాసులకి ఆశాజ్యోతి !

ఈ రైలు మార్గంపై డీసెల్ యింజనుతో రైలు బండిని నడపటానికి వీలుగా పునర్ నిర్మించడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మార్గంపై ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాల మధ్య సరకుల రవాణాకి ఎంతో అవకాశం ఉంది. అంతేకాక గుణుపూర్ ప్రక్కనున్న వంశధారపై వంతెనని నిర్మించి ఈ రైలు మార్గాన్ని రాయగడ వరకు పొడిగిస్తే నౌపడా నుంచి రాయగడకు డీసెలు యింజన్‌లో కేవలం మూడు గంటల్లో చేరవచ్చు. దీనివల్ల బోలెడంత సమయం, ఖర్చు కలిసిరావటమే కాకుండా గంజాం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలు మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలకి సులభంగా చేరుకోవచ్చు. ఇది వ్యాపారాభివృద్ధికీ, విభిన్న ప్రాంతాల సాంప్రదాయాలు, సంస్కృతుల కలయికకు దోహదం చేస్తుంది. ఆదివాసుల పాలిట ఆశాజ్యోతి అవుతుంది.

ఎన్నో కొత్త రైలు మార్గాల నిర్మాణాన్ని చేపడుతున్న ఈ దశలో ఈ చిన్న రైలు మార్గాన్ని అతి తక్కువ వ్యయంతో పునర్ నిర్మించడం, పొడిగించడం ద్వారా అట్టడుగు వర్గాల ప్రజలకు, ఆదివాసులకు ఎంతో మేలు కల్గించ వీలవుతుంది కాబట్టి రైల్వే బోర్డువారు, కేంద్ర ప్రభుత్వం ఈ రైలు మార్గం పునర్ నిర్మాణాన్ని, అభివృద్ధినీ సత్వరం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందనటంలో అతిశయోక్తి లేదు.

— ఆర్. పద్మనాభరావు

వుంటారు. వీరు కూడా ప్రజా ప్రతినిధులే. కాని వీళ్ళని ప్రతిపక్షం అంటారు. ప్రతిపక్షమంటూ లేకపోతే ప్రజాస్వామ్యం మనుగడే దెబ్బతింటుందని మన ప్రగాఢ విశ్వాసం. గోల చేయటం వాళ్ళపని. వాళ్ళకు కావల్సిన సాధన సంపత్తిని' సమకూర్చటం మన పని ...'

ఫోన్ మోగింది.

లేచివెళ్ళి అందుకున్నాడు.

ఇవతల కృష్ణమూర్తి మాట్లాడుతున్న దాన్నిబట్టి అవతల వాళ్ళెవరైందీ, ఏమడుగుతోందీ, సునాయాసంగా కనుక్కోవచ్చు.

'కోతల సీజను. అంతమంది దొరక్కపోవచ్చు. దొరికినా రేట్లు జాస్తీగా వుంటాయి. రోజుకు ఆడవాళ్ళకు పది, మగవాళ్ళకు పదిహేనూ...'

ఫోన్ పెట్టేసిన తరువాత అడిగాను ఏమిటని.

'వచ్చేవారం కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ధరల పెరుగుదలకు నిరసనగా ఆందోళనలు జరపాలట. ఉన్నఫళాన జనం కావాలంటారు. హఠాత్తుగా ఎలా వీలవుతుంది.'

ఆ తరువాత చాల చాల చెప్పుకొచ్చాడు. ఏ ఏ

## కనకమహాలక్ష్మి

వ్యాపారాలు చేస్తోందీ ఏమిటీ అన్నీ. క్రిస్టియానా కూడా తనకు అన్ని విధాలా సహకరిస్తోందిట. 'కాస్త కూస్త చదువుకున్న పిల్ల గాబట్టి బతికి పోయాను. బాగా సోషల్‌గా మూవ్ అవుతుంది. ఒక్కసారి పరిచయం అయితే చాలు ఆ కాంటాక్ట్సుని కల్టివేట్ చేసుకుని చెప్పకుండానే రెన్యూ చేస్తూ వుంటుంది ఎప్పటికప్పుడు. నేను నా వ్యాపారం పనుల మీద ఎక్కడికైనా వెళ్తే నా యాబ్సెన్స్‌లో పాపం అన్నీ తనే సర్దుకుపోతుంది. ఆఫీసుల్లో అధికార్లను, అపోజిషన్ పార్టీ వాళ్ళనూ అందర్నీ స్వయంగా తనే కలుసుకుంటుంది. ఐయామ్ రియల్లీ ప్రౌడ్ అఫ్ హర్. నేను సాధించలేని విజయాలను కూడా ఒక్కోసారి ఆవిడ సునాయాసంగా సాధించుకొస్తుంది...'

'ఏమో, ఎన్నయినా చెప్పు. మీ ఆవిడ్నలా తిప్పటం నాకేమీ నచ్చలేదు.'

'ఎవరా ఆవిడ'

'మీ ఆవిడే — క్రిస్టియానా.'

పెద్దగా నవ్వాడు. నవ్వి — ''నేనావిడకు మొగుడ్నికాదు, ఆవిడ నా భార్యాకాదు. మేమిద్దరూ అసలు మొగుడూ పెళ్ళాలమేకాదు. చెడిపోం: ఎక్కడో దిక్కుమాలిన కంపెనీలో రోగాలత అఘోరిస్తుంటే పోనీ కదా అని నా ఇంటికి తీసుక వచ్చాను. నాకు చేదోడు వాదోడుగా వుండమన్నాను నాలుగేళ్ళయింది. అప్పటి నుంచీ నా దగ్గర వుంటోంది. అందుకని చాలామందిలో ఆవిడక నా భార్యగానే గుర్తింపు. పోన్లే సరేకదా అ: నేనూ వూరుకున్నాను.

ఎందుకో తెలుసా —

''ఎవరో ఆడపిల్లను అనుభవిస్తున్నాం అన్న ఆనందం కన్నా ఎదుటివాడి పెళ్ళాన్ని అనుభవిస్తున్నామన్న ఆనందం'' వేరు. ఆ థ్రిల్ వేరు. ఆ మజాలో ఎంత పనైనా చేసేస్తావ్. ఎదుటివాడి సొత్తును అమాంతం అప్పనంగా అనుభవించేస్తున్నా మన్న మైకంలో నువ్వు చెయ్యందేమిటి ?

ఈ మేడ, ఈ ఇంటర్‌కమ్‌లు, ఇంపాలా కార్లు, యూఫోమ్ బెడ్‌లు, అల్సేషియన్ కుక్కలు, క్రోటన్ మొక్కలూ అన్నీ ఆ 'కనకమహాలక్ష్మి' పుణ్యం ... ''

'మధ్యలో ఆవిడెవరు ?'

'అదే... పేరు మార్చుకుంది లే క్రిస్టియాన.' ★